2. భౌతిక రూపురేఖలు - నిమ్నోన్నతలు - పరివాహం

ఎ) **'డూన్':** హిమాచల్ పర్వతాలను, శివాలిక్ కొండలను వేరుచేస్తూ విచ్ఛిన్న వరుసలలో సన్నని, సమతల భూతలం గల ద్వైర్ఘ్య లోయలను 'డూల్' అంటారు.

ఉదా॥

ఉత్తరప్రదేశ్ లోని పాట్లిడూన్

జమ్ములోని కోట్లీడూన్

ఉత్తరాంచల్ లోని డెహ్రాడూన్

బి) **'కనుమ':** హిమాలయ పర్వతాల్లోని సహజ మార్గాలు

ఉదా॥ కైబర్, బోలాన్, కారకోరం, షిప్కిలా, బొమిడిలా

సి) **భాబర్:** శివాలిక్ కొండల పాదాల దగ్గర విసినకర్ర ఆకారంలో హిమాలయ నదుల వల్ల గ్రావెల్, ఆశ్రేణికృత అవక్షేపాలు ఏర్పడ్డాయి. గులక రాళ్ళతో కూడిన ఈ సచ్ఛిద్ర మండలాన్ని **''భాబర్''** అంటారు.

డి) **టెరాయి:** హిమాలయ నదులు నిరంతరాయంగా ప్రవహిస్తుండడం వల్ల ఏర్పడిన చిత్తడి ప్రాంతాన్ని **'టెరాయి'** అంటారు.

ఇ) **'రే'** (Reh) **(లేదా) 'కల్లార్':** ఉత్తరప్రదేశ్, హర్యానా ల్లోని శుష్క ప్రదేశాల్లో ఉన్న చవుడు, లవణీయ, స్ఫటికీయ భూభాగాలనే **'రే'** (లేదా) **'కల్లార్'** అంటారు.

ఎఫ్) **పశ్చిమంగా ప్రవహించే నదులు:** నర్మద, తపతి, మహి, సబర్మతీ

జి) **ద్వీపకల్ప నదులు:** మహానది, గోదావరి, కృష్ణా, కావేరి

1. హిమాలయాల ప్రాముఖ్యాన్ని తెల్పండి.

ఎ) శీతాకాలంలో మధ్య ఆసియా నుంచి వీచే అతిశీతల పవనాలు భారతదేశ ఉత్తర మైదానాల్లోకి ప్రవేశించకుండా హిమాలయ పర్వతాలు అడ్డగిస్తున్నాయి.

బి) వేసవి కాలంలో మైదానాల్లో వర్షం కురవడానికి, దేశంలోని ఋతుపవన శీతోష్ణస్థితికి హిమాలయాలే కారణం.

సి) హిమాలయాల్లోని హిమానీ నదుల నుంచి ప్రవహించే జీవనదుల వల్ల ఉత్తర మైదానాల్లో ఆర్థికాభివృద్ధి సాధ్యమైంది.

డి) అందమైన లోయలకు, ప్రసిద్ధి చెందిన వేసవి విడిదిలకు హిమాలయాలు ప్రఖ్యాతి గాంచాయి. ఇవి యాత్రికులని ఆకర్షిస్తూ ' పర్యాటకం' ద్వారా విదేశీ మారక ద్రవ్యాన్ని ఆర్జిస్తున్నాయి.

ఇ) హిమాలయాల్లోని కనుమల ద్వారా విదేశీ సంస్కృతి, వాణిజ్యాల మార్పిడి విశేషంగా జరిగింది.

ఎఫ్) హిమాలయాల్లోని అల్పైన్ ఉద్భిజాలు అటవీ ఆర్థిక వ్యవస్థకు దోహదం చేస్తున్నాయి.

2. తూర్పు, పశ్చిమ తీర మైదానాల మధ్య వ్యత్యాసాలు రాయండి?


తూర్పు తీర మైదానం

1. బంగాళాఖాతానికి దక్కన్ పీఠభూమికి మధ్యన ఉంది.
2. వెడల్పుగా, బల్ల పరుపుగా ఉంటుంది
3. ఈ మైదానాల్లో సారవంతమైన డెల్టాలు, నీటి లభ్యత ఉన్నాయి. ఒడిశాలో మహానది డెల్టా, ఆంధ్రప్రదేశ్‌లో కృష్ణా, గోదావరి డెల్టాలు, తమిళనాడులో కావేరి డెల్టాలు సారవంతమైన ఒండ్రు మైదానాలు.
4. ఈ మైదానం వ్యవసాయాభివృద్ధికి అనుకూలంగా ఉంటుంది


పశ్చిమ తీర మైదానం

1. దక్కన్ పీఠభూమికి అరేబియా సముద్రానికి మధ్యన ఉంది.
2. సన్నగా – అసమానంగా ఉంటుంది.
3. రోధికలు – లాగూన్లు ఉన్నాయి.
4. సారవంతమైన నేలలు లేవు

భారతదేశ పటంలో వీటిని గుర్తించండి హిమాలయ పర్వతాలు ఆరావళి, వింధ్య సాత్పూర పర్వతాలు నీలగిరి కొండలు, మహాదేవ్ కొండలు దక్కన్ పీఠభూమి, తూర్పు, పశ్చిమ కనుమలు



భారతదేశము - నిమ్నోన్నత స్వరూపాలు



భారతదేశము - ప్రధాన నదులు

బహుళైచ్ఛిక ప్రశ్నలు

1. ఎత్తైన శిఖరం K_2 ఏ శ్రేణిలో ఉంది

   ఎ) హిందూకుష్ బి) కారకోరం సి) లడఖ్ డి) పామీర్

2. హిమాద్రి కి దక్షిణంగా ఉన్న పర్వత శ్రేణి

   ఎ) హిమాచల్ బి) శివాలిక్ సి) జస్కార్ డి) లడఖ్

3. పగులు లోయల గుండా ప్రవహించే నది

   ఎ) కృష్ణా బి) గోదావరి సి) నర్మదా డి) తపతి

4. నీలగిరి కొండల్లో ఎత్తైన శిఖరం

   ఎ) అనైముడి బి) ఎవరెస్టు సి) దొడబెట్ట డి) అబు

5. **భారత ద్వీపకల్పంలో ఎత్తైన పర్వతం**

ఎ) గురుశికార్ బి) ఎవరెస్టు సి) అనైముడి డి) దొడబెట్ట

6. **లాగూన్లు మంచి రవాణా మార్గాలుగా ఉపయోగపడుతున్న రాష్ట్రం**

ఎ) ఆంధ్ర ప్రదేశ్ బి) కేరళ సి) బడిషా డి) పశ్చిమబెంగాల్

7. **రాజస్థాన్‌లో విస్తరించి ఉన్న పర్వతాలు**

ఎ) సాత్పూరా బి) సహ్యాద్రి సి) వింధ్య డి) ఆరావళి

8. **ద్వీపకల్ప నదుల్లో పెద్దది**

ఎ) కృష్ణా బి) మహానది సి) గోదావరి డి) కావేరి

9. **ఉత్తర భారతదేశాన్ని దక్షిణ భారత దేశం నుంచి వేరు చేస్తున్నవి**

ఎ) ఆరావళి పర్వతాలు బి) వింధ్య, సాత్పుర పర్వతాలు

సి) తూర్పు కనుమలు డి) హిమాలయాలు

10. **కింది వాటిలో హిమాలయ నది కానిది?**

ఎ) సింధూ బి) గంగా సి) బ్రహ్మపుత్ర డి) గోదావరి

జవాబులు

1. బి 2. ఎ 3. సి 4. సి 5. సి 6. బి 7. డి 8. సి 9. బి 10. డి

ఖాళీలను పూరించండి

1. K_2 శిఖరం ..... లో ఉంది.
2. భారత దేశంలో ఉన్న హిమాలయాల్లో అతి ఎత్తైన శిఖరం .....
3. పామీరు పీఠభూమి ..... లో ఉంది.
4. నూతనంగా ఏర్పడిన ఒండలి మైదానాలు .....
5. ..... పీఠభూమి చివరన బుందేల్‌ఖండ్ ఉన్నత భూమి ఉంది.
6. భారతదేశ ద్వీపకల్పంలో ఎత్తైన శిఖరం.....
7. పగులు లోయలో ప్రవహించే నది .....
8. నీలగిరి కొండల్లో ఎత్తైన శిఖరం .....
9. ఎత్తైన గురు శికార్ శిఖరం ఉన్న పర్వత శ్రేణి .....
10. బంగ్లాదేశ్‌లో గంగానదిని ..... అని పిలుస్తారు.

జవాబులు

1. కారకోరం శ్రేణి 2. కాంచ గంగ 3. ట్రాన్స్ హిమాలయ మండలం 4. ఖాదర్
5. ద్వీపకల్ప 6. అనైముడి 7. నర్మద 8. దొడబెట్ట 9. ఆరావళి 10. పద్మానది

జత పరచండి

గ్రూప్ ఎ		గ్రూప్ బి
1. మానస సరోవరం	( )	ఎ) హిమాచల్
2. పురాతన ఒండలి మైదానం	( )	బి) తపతి
3. చిత్తడి ప్రాంతం	( )	సి) సింధునది
4. పిర్ పంజల్ శ్రేణి	( )	డి) భంగర్
5. పశ్చిమంగా ప్రవహించే నది	( )	ఇ) టెరాయి
		ఎఫ్) ఖాదర్
		జి) శివాలిక్ కొండలు

జవాబులు

1. సి 2. డి 3. ఇ 4. ఎ 5. బి

	గ్రూప్ బి	
1. భారతదేశ జనపదం	( )	ఎ) జార్ఖండ్
2. మడ అడవులు	( )	బి) అమర కంటక్
3. ఛోటా నాగపూర్	( )	సి) బ్రహ్మగిరి కొండలు
4. నర్మద	( )	డి) మహారాష్ట్రలోని నాసిక్
5. గోదావరి	( )	ఇ) సుందర వనాలు
		ఎఫ్) మధ్య ప్రదేశ్
		జి) జోధ్‌పూర్

జవాబులు

1. జి 2. ఇ 3. ఎ 4. బి 5. డి